## కాలమ్ దాటని కథ

# "సగటు లక్షణం"

పెళ్ళయిన నాలుగోనాటి రాత్రి గమనించాడు శివరామ్ తన భార్య కాత్యాయనికి మెడ వంకర వున్న విషయం.

కాత్యాయనిపై ఆకాశం ఎత్తంత పైకి లేచాడు శివరామ్. "ఈ మూడు రాత్రులు నీకు ఎడతెగని సిగ్గనుకున్నాను తప్పించి. 'మెడ వంకర' అనుకోలేదు" అన్నాడు.

అత్తా. మావలని పిలిపించి. వారితో గొడవపెట్టుకున్నాడు శివరామ్. "ఇలాంటి మెడ వంకరదానితో కాపురం చెయ్యలేను" నిష్కర్షగా చెప్పేశాడు.




శివరామ్ మాటలకి తేలిగ్గా నవ్వేశాడు కాత్యాయని వాళ్ళ నాన్న. "చూడవోయ్ అల్లుడూ! ఇండియా అంతా తిరిగినా మెడ వంకర లేని ఆడపిల్లలు దొరకటం బహు కష్టం" అన్నాడు.

నమ్మలేదు శివరామ్. "చూస్తా" అని ఛాలెంజ్ చేసి. ఊళ్ళు తిరిగాడు. శివరామ్ మావ చెప్పిన మాటలు అక్షర సత్యాలు. మెడవంకర లేని మగువ దొరకలేదు.

చివరికి మావగారి దగ్గరకి చేరుకుని. రహస్యం ఏమిటో చెప్పమని అడిగాడు.

"నాయనా శివరామ్! ఈ దేశంలో సగటు ఆడపిల్లల్ని తల వంచుకుని నడవాలని పెద్దలు ఆజ్ఞాపించారు. అలా తల దించుకుని దించుకుని వాళ్ళ మెడ కుదించుకుపోయి. ఈ మెడ వంకర రోగం పట్టుకుంది. 'మెడ వంకర' అనేది ఈ దేశపు ఆడపడుచుల సగటు లక్షణం."

—'విపంచి'

ఆఖరి బస్సుకైనా ఇల్లు చేరక తప్పదు."

"ఛీ! అందుకే మీ మగాళ్ళు వొట్టిబండలు అన్నాను. తనకి నువ్వంటే ఎంత లైక్! నువ్వేమో...."

"థాంక్స్ ఫర్ ది కామెంట్! నువ్వు జాన్ పెళ్ళికి తప్పక రావాలి...."

"ఇద్దరమేనా!"

నవ్వి సైకిలెక్కి కాలు నేలమేద ఆన్చి నిలబడి ఒక కాలు సిద్ధంగా పెడల్ మీదవుంచి "శ్యామలనుకూడాతీసుకురా!" అని తుర్రున కదిలిపోయేడు. పంకజం నవ్వుతోంది.

* * *

స్వయంగా కలుసుకుని చెప్పకపోయినా పంకజం మాటమీద శ్యామల వస్తుందనుకోలేదు. బస్సుస్టేజీ వద్ద ఉంచిన గూడుబండి వచ్చి. అందులోంచి ముందు పంకజం. తర్వాత దిగిన శ్యామలను చూసి ఉమాపతి నిర్ఘాంతపోయాడు. పంచె. కమీజు భుజాన తువ్వాలుతో ఉన్న ఉమాపతిని శ్యామలా చప్పున పోల్చుకోలేదు.

ఉమాపతి తల్లిదండ్రులకు పంకజం ఎవరో తెలిసినా. ఆ పక్కనే వచ్చిన వొంటి రంగూ నల్లటి పెద్ద కళ్ళతో. కళకళలాడే గుండ్రని మొహంమీద కదిలే పొడవాటి కురులతో చూపరులను ఆకట్టుకోగల చక్కదనంతో నిల్చున్న మరో అమ్మాయి ఎవరో ఎరుకలేదు.

"వీరు మా కాలేజీ. మా క్లాసే!" అని చెప్పాడు ఉమాపతి. ఆయన తల వూపి లోపలికివెళ్తూ కొడుకుని పిల్చి "పంతులుగారి బిడ్డను ఏడుంచుతవు?" అనడిగాడు.

అంటే పంకజం! హిందూ కుటుంబాల్లోని శూద్రుల్లోకూడా క్రైస్తవులు తమకన్న తక్కువ వాళ్ళు అనుకుంటారు. భోజనాదికాలు. పెళ్ళివంటి సంప్రదాయ కార్యక్రమాల్లో ఎడంగానే వుంచుతారు. బస్తీల్లో ఈ సమస్య అంతగా లేకపోయినా. పల్లెలో మాత్రం పట్టింపే!

"మైలపడిపోతామా? ఆ పక్కనున్న అమ్మాయి— బ్రాహ్మలు. తనకే పట్టింపు లేకుండా పెళ్ళికి రాలేదూ?" అన్నాడు ఉమాపతి. తన కొడుకు అటువంటి మాటలు మాట్లాడతాడని తెలుసు. చిన్నతనపు పొంగులో ఏవయినా తెంచుకోగలడు. తరాలుగా జీర్ణించిన విశ్వాసాలు మూఢమైనవే కావచ్చు— కాని ఒక్కసారే దిగదుడుచుకోలేడు గదా! శ్యామల బ్రాహ్మల అమ్మాయని విన్నాక. పంకజం ఎవరో తమ ముగ్గురికీ తప్ప ఇతరులకు తెలీకపోవడం సమాధానపడ్డాడు. ఆ యిద్దరిలో తాము దూరంగా ఉంచాలనుకునేది ఒకరయితే తమని దూరంగా ఉంచాలనుకునే వర్గం మరొకరు. "గిట్లనిదెల్వనియ్యకు. కాలేజిల్లి దోస్తులని జెప్పు" అనిమాత్రం అన్నాడు.

ఉమాపతి ఇద్దర్నీ ప్రమీల వున్న గదిలోకి తీసుకువెళ్ళి పరిచయం చేశాడు. అన్నయ్య స్నేహితులు- కాలేజిలో చదివే ఆడపిల్లల్తో పరిచయాలు లేని ప్రమీల-వాళ్ళు తన పెళ్ళికి వచ్చినందుకు సంబరపడిపోయింది. తనకీ చదువుకోవాలనే వుండేది. అక్కడికి వూళ్ళో వున్నంతవరకూ చదువుకుంది. తర్వాత ఆడపిల్ల కింతకన్న చదువెందుకు అన్న పెద్దవాళ్ళ ధోరణికాక. ఆర్థికంగా వెసులుబాటు లేకపోవడంవల్ల- కుదిరింది కాదు.

"స్నానం చేస్తారా అండీ!" ఎట్లామాట్లాడాలో ప్రమీలకి తోచలేదు.

నోరు కట్టేసినట్లున్న పంకజం "అండీ అనగా? అండ్ పురుష వచనం. అండీ స్త్రీ వచనమా?" అంది.

ప్రమీల తెల్లబోయింది. ఏకవచనం. బహువచనం. స్త్రీలింగం. పురుషలింగం- ఇలా వుంటాయని చదువుకుంది. "అదేమిటండీ?" అనడిగింది తికమకబడిపోయి.

శ్యామలకి పరిస్థితి అర్థమైంది. ప్రమీల కంటబడకుండా వీపుమీద గిల్లింది. "అబ్బ! కుట్టేవి మనుషులా. దోమలా?" అరిచింది పంకజం

"నువ్వు నోరు ముయ్యవే!" పంకజాన్ని కసిరి. ప్రమీలతో "వాగుడో. తిండో లేకపోతే దీని నాలుకకు పిచ్చెక్కినట్లు చేస్తుంది. మరేమీ అనుకోకండి!" అంది శ్యామల.

వాళ్ళు ఇంత సరదాగా వుంటారని ఊహించని ప్రమీల. తెల్లటి పలువరస మెరిసేలా ఫక్కున నవ్వింది. పంకజం ధోరణి గ్రాహ్యమైంది.

"మీరేదయినా టూత్‌పేస్టు కంపెనీ వాళ్ళని సంప్రదించాల్సింది" మళ్ళీ అంది పంకజం.

"ఎందుకు?"

"తళతళలాడే తెలుపు- పళ్ళున్న పడుచువాళ్ళ గెలుపు ..."

శ్యామల పంకజం నెత్తిన మొట్టింది. ప్రమీల నవ్వుతూ "స్నానంచేద్దురురండి!" అంటూ పెరట్లోకి దారితీసింది. తల తడుముకుని "బొడిపె కడుతుందో. ఏంపాడో" అనుకుంటూ పంకజం. వెనకే శ్యామలా అనుసరించారు.

* * *

కొత్త! ఉక్క! దోమలు! ఫానుపెట్టుకుందామన్నా కరెంటులేదు. కాసేపు అటు ఇటు దొర్లాడి పంకజం నిద్రపోయింది. శ్యామలకి మాత్రం ఎంతకీకన్నంటుకోదు. ఎప్పటికో శ్యామల ఆవలించడం చూసి "నిద్రొస్తే పడుకోండి!" అన్నది ప్రమీల.